01ATP23F_01ATP23F.qxd 23-09-2023 PM 11:27 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 24 సెప్టెంబర్ 2023 పేజీలు : 04


# జిల్లాలు ఏర్పాటయ్యాయే కానీ... అభివృద్ధి ఎక్కడా జరగలేదు

- సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి
- యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- కె.ఎ.పాల్



మీడియాతో మాట్లాడుతున్న కె.ఎ.పాల్

**పుట్టపర్తిటౌన్/కొత్తచెరువు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నూతన జిల్లాలు ఏర్పాటు చేశారే కానీ, అభివృద్ధి ఎక్కడా జరగలేదని ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎ.పాల్ పేర్కొన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లాకొత్తచెరువు మండల పరిధిలోని పోతుల కుంట గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కమలమ్మ అంత్యక్రియల్లో పాల్గొని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన పుట్టపర్తికి చేరుకొని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక చిన్న పల్లెకు కూడా రోడ్లు వేయని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని, అధికారలు వెంటనే స్పందించి కమలమ్మ పేరుమీద ఈ గ్రామానికి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ లోకంలోకి మనం ఏమీ తీసుకురాలేదని, చనిపోయిన తరువాత ఏదీ తీసుకెళ్ళలేమన్నారు. కమలమ్మ మంచితనంతో స్థానకంగా ఉండే రెడ్ల కుటుంబాల వారే కాకుండా, చుట్టు ప్రక్క ప్రాంతాల ప్రజలు,కర్ణాటక రాష్ట్రం నుండి కూడా ఆమె మృతి చెందిన విషయం తెలుసుకొని ఎంతో మంది బాధపడుతున్నారని, అలాంటి వ్యక్తిత్వం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో అభివృద్ధి ఊసే లేకపోయిందని, లక్షల మంది యువత నిరుద్యోగులుగా మారారన్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, లక్షలాది మందికి త్రాగునీరు, విద్య, వైద్యం సౌకర్యాలు ఉచితంగా అందాయన్నారు. కొన్ని కారణాల వల్ల కొన్ని సేవలు ఆగిపోయినట్లు తన దృష్టికి వచ్చిందని, ప్రపంచ దేశాలలో తనకున్న పరిచాయల వల్ల సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌కు మరిన్న నిధులు తెప్పించి అభివృద్ధికి సహకరిస్తానన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుత ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మంత్రి బోత్స సత్యనారాయణ లక్ష రూపాయల కోసం తన వద్దకు వచ్చాడని, ఇప్పుడు వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల ఎంతో మంది పేదలకు, కార్మికులకు అన్యాయం జరుగుతోందని, విశాఖ ఉక్కు పరిశ్రమనుఅమ్ముకుంటున్నారని, దానిని ఆపడానికి తాను కూడా ఎంతో ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఉన్న ప్పుడు కెసిఆర్, చంద్రబాబు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు వారి మంత్రి వర్గంలో పని చేసినవారు సైతం కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.

# రీ సర్వేతో రైతులకు శాశ్వత భూ పరిష్కారాలు

**: మంత్రి ఉషాశ్రీచరణ్**



లబ్దిదారులకు పత్రాలు అందిస్తున్న మంత్రి

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త,**

రీ సర్వేతో రైతులకు శాశ్వత భూ పరిష్కారాలు కల్పించిన ఘనత వైసీపి ప్రభుత్వందేనని మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు.మండలంలోని తీటకల్లు గ్రామంలో భూసురక్ష రీసర్వే కార్యక్రమంలో భాగంగా రైతుల పొలాలను రీసర్వేచేసి వారి హద్దులను గుర్తించి సర్వే రాళ్ళుపాతిన ప్రభుత్వం రైతులకు పట్టాదారుపాసు పుస్తకాలు అందించే కార్యక్రమంలో భాగంగా తీటకల్లులో తహాశీల్దార్ బాలకిషన్ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన స్త్రీశిశు సంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ మాట్లాడుతూ రైతులకు కొన్ని వందల సంవత్సరాలు పరిష్కారం కాని భూసమస్యలను గ్రామస్థాయిలో గ్రామసభలద్వారా రైతులకు రీసర్వే కార్యక్రమం ద్వారా భూసురక్ష పేరుతో వైసీపి ప్రభుత్వం మన ప్రియతమనేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులువేస్తు రైతులకు ఒక్క రూపాయి కర్చులేకుండా అవకతవకలకు తావులేకుండా రైతు పేరుమీద పట్టాదారు పాసుపుస్తకాలను ప్రజలకు అందించే కార్యక్ర మం మహనీయమైనదని మంత్రి అన్నారు.మండలంలో ప్రతి గ్రామంలో జరుగు రీసర్వేలో రైతులు తమ భూములను అదికారులతో దగ్గరుండి భూమి హద్దులను చూపించుకోవాలని అన్నారు.అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో రికార్డులను



పిల్లలతో మాట్లాడుతున్న మంత్రి

పరిశీలించిన పిల్లలతో ముచ్చటించారు పిల్లలకు నాణ్యమైన ఫౌష్టికా హారం అందుతున్న తీరును అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో అర్‌డీఒ నిశాంత్‌కుమార్, ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, జడ్‌పిటీసి ప్రభావతి, కన్వీనర్ బసవరాజు, జిల్లా ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు, పాలబండ్ల చంద్ర శేఖర్, మండలంలోని తదితర నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# చంద్రబాబుపై కూడా సిఎం జగన్ అవినీతి మచ్చ ఉండాలనుకుంటున్నారు

**- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు - నారా భువనేశ్వరి, బ్రాహ్మణి, నందమూరి బాలకృష్ణను కలిసిన సునీత**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**

ఒకనేరస్తుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉంటాయో ఇప్పుడు మనం చూస్తున్నామని నారా భువనేశ్వరి, బ్రాహ్మణి, నందమూరి బాలకృష్ణను ఆమె కలిశారు. చాలా సేపు వారితో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ముఖ్యంగా చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నారు. అలాగే నారా భువనేశ్వరి ధైర్యంచెప్పారు. మీ వెంట తెలుగుదేశం పార్టీ మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రజల ంతా ఉన్నారన్నారు. ఈ సమావేశం అనంతరం పరిటాల సునీత మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పు చేయని చంద్రబాబు జైలుకు వెళ్లారం టే జగన్ అరాచక పాలనకు ఇది నిదర్శనంగా నిలుస్తోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో చంద్రబాబు చేసిన తప్పేంటన్నది ఇప్పటి వరకు అధికార పార్టీ నాయకులు కానీ సిఐడి అధికారులు కానీ చెప్పలేకపోతున్నారన్నారు. ఆయన డబ్బు ఎక్కడి నుంచి ఎక్కడికి మళ్లించా రన్నది చెప్పలేకపోతున్నారన్నారు. కేవలం అబద్దాలు చెబుతూ జరగని స్కాంను.. జరిగినట్టు చూపే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 74 ఏళ్ల వయస్సులో చంద్రబాబును జైలుకు పంపడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన అరెస్టు తర్వాత గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు అలాగే ఖండాంతరాలు దాటి తెలుగు వారు ఎక్కడున్నా నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ఆయన టెక్నాలజీని ప్రోత్సహించిన కారణంగా లక్షలాది మంది ఉద్యోగాలు పొంది స్థిరపడ్డారని సునీత గుర్తు చేశారు. ఓవైపు చంద్రబాబు, మరోవైపు లోకేస్ యాత్రల ద్వారా జనంకు దగ్గరవుతున్నారని, అదే సమయంలో ప్రజల్లోప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువైందన్న భయంతో చంద్రబాబును ఎన్నికల ముందు జైలుకు పంపారన్నారు. మీరు ఈ అరెస్టు ద్వారా తెలుగుదేశం పార్టీని ఆపలేరని స్పష్టం చేశ్వారు. కచ్చితంగా చంద్రబాబు బయటికి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకులు చేసిన అరాచకాలపై విచారణ చేయిస్తామన్నారు. అప్పుడు ఇక్కడ జైలు సరిపోకపోవచ్చని సునీత అభిప్రాయ పడ్డారు. నేర పూరిత స్వభావమున్న జగన్ గతంలో పరిటాల రవి హత్య కేసులో కూడా ఉ న్నారని ఈ సందర్భంగా పరిటాల సునీత గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి ఇప్పుడు చంద్రబాబుపై కక్ష కట్టి జైలుకు పంపారని మండి పడ్డారు. ఈ సందర్భంగా మాజీ హోమ్ మంత్రివర్యులు చినరాజప్ప, మండలి చైర్మన్ షరీఫ్, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర, రాజమండ్రి శాసన సభ్యులు ఆదిరెడ్డి భవాని తదితరులు కలవడం జరిగింది.

# అభివృద్ధి...సంక్షేమం.. ప్రభుత్వ ధ్యేయం



అంగన్వాడి నూతన భవనంలో సరు కులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాపు



ఎమ్మెల్యే, నాయకులను సన్మానిస్తున్న వైకాపా శ్రేణులు

**డి.హిరేహాళ్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలన లోని వైకా పా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ముందుకు సాగుతోందని రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆయన ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజు నాయ క్‌తో కలసి మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుండి అంబేద్కర్ కాలని వరకు రూ.50లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, రూ. 7లక్షలతో నిర్మిం చిన అంగన్వాడి నూతన భవనంను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కాపు మా ట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ఆయా సామాజిక వర్గాల ప్రజలకు వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలుచేస్తు నిరుపేదలను విద్య, వైద్య, ఆర్థిక, రాజకీయ రంగాలందు అభివృద్ధికి బాటలు వేసిన ఘనత మన జననేత సి.ఎం.జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గడప గడపకు, నాడునేడు, ఎన్ఆర్ఈజీఎస్ తదితర నిధులతో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి శ్రీకారంచుట్టి నిరుపేదల అభివృద్ధికి అవసరమైన ఎన్నో పథకాలను అర్హులకు దరిచేర్చి ఎందరికో ఆర్శమయ్యారని ఆయన ఈ సం దర్భంగా కొనియాడారు. జగనన్న ప్రగతి విప్లవంతో రాయదుర్గం ఎమ్మె ల్యేగా నియోజకవర్గంలో రహదార్ల అభివృద్ధితో పాటు గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు లాంటి సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేశానని ఎమ్మెల్యే కాపు చెప్పారు.



సిసి రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాపు

అనం తరం వైకాపా శ్రేణులు ఎమ్మెల్యే, ద్వితీయశ్రేణి నాయకులను పూలమాలలు, శాల వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి, డిప్యూటి తహశిల్దారు బసవకు మా ర్, పిఆర్‌డిఈ రామ్మోహన్‌రెడ్డి, ఎస్.ఐ.రంగడు, సర్పంచిలు శ్రీనివాసులు ొడ్డి, మల్లికా ర్జున, హనుమంతరెడ్డి, పరమేశ్వరప్ప, ఎంపిటీసీ సుజి మహేష్, రుద్రమ్మ, ఉపసర ్పంచి కరిడి మల్లికార్జున, వైకాపా నాయకులు సింగాడి జగదీష్, రహం తుల్లా, జిల్లా స్టీరిం గ్ కమిటి సభ్యులు రవిం ద్రనాథ్‌రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్ యాదవ్, విద్యాకమిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, సింగాడి మంజు నాథ, నల్లబండ్ల వంద్రప్ప, సురేష్, మల్లికార్జున, నాగయ్య, బొమ్మన్న, గోవిందు, ఖాశీంపీర, గవిసిద్ధ, శివారెడ్డి, వీరశేఖర, హిర్దేహాళ్ మంజు, శంకయ్య, తిప్పేస్వామి, నాగరాజు, జైదర్‌నాయుడు, ఎరిస్వామి, మారేష్, బసవ రాజు, వెంటరెడ్డి, మల్లప్ప, దురగప్ప, సోమన్న, హను మన్న, చింతపండు అంజినేయులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల హేతుబద్దీకరణకు ప్రతిపాదనలు పూర్తి

**-గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం -జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కోసం ప్రతిపాదనలు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్పెషల్ సమ్మరి రివిజన్-2024, పోలింగ్ స్టేషన్‌ల రేషనలైజేషన్, తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, గుర్తింపు పొందిన రాజకీయపార్టీ నాయకులు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 2,198 పోలింగ్ స్టేషన్లు వుండగా వున్న పోలింగ్‌స్టేషన్లకు అదనంగా 15 కొత్త పోలింగ్ స్టేషన్ల కోసం ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. కొత్త పోలింగ్ స్టేషన్లతో కలిపి మొత్తం 2,213 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే 116 పోలింగ్ స్టేషన్లకు పేరు మార్పు కోసం 83 చోట్ల లోకేషన్ మార్పుల కోసం ప్రతిపాదనలు రావడం జరిగిందని వారికి వివరించారు. పోలింగ్ స్టేషన్ల మార్పులకు సంబంధించి ఏమైనా సూచనలు వుంటే తెలియచేయాలన్నారు. కొత్త పోలింగ్ స్టేషన్లను కలుపుకుని జిల్లాలోని రాయదుర్గం పరిధిలో 296, ఉరవకొండ పరిధిలో 259, గుంతకల్లు పరిధిలో 276, తాడిపత్రి పరిధిలో 272, శింగనమల పరిధిలో 293, అనంతపురం అర్బన్ పరిధిలో 277, కళ్యాణదుర్గం పరిధిలో 261, రాప్తాడు పరిధిలో 279 పోలింగ్ స్టేషన్లు వుండనున్నాయన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నామన్నారు. 1500 మంది కంటే అధికంగా ఓటర్లు వుంటే మిగిలిన ఓటర్లను మరో పోలింగ్ స్టేషన్‌కు ప్రతిపాదించవచ్చని, 2 కిలోమీటర్ల పరిధిలోపు పోలింగ్ స్టేషన్ వుండాలని తెలియచేశామన్నారు.

ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం అన్ని వివరాలను పరిగణలోకి తీసుకుని ప్రాపర్ స్కెచ్‌తో పోలింగ్ స్టేషన్ మార్పు ప్రతిపాదనలు చేయడం జరిగిందని, ఈ విషయమై రాజకీయ పార్టీల నాయకుల దృష్టికి ఏమైనా సమస్యలు వస్తే తమకు తెలియచేయాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డీఒ మధుసూదన్, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**జగనన్న సురక్షలో ఐఎంఏ స్పెషలిస్టులు**

# స్వచ్ఛంద భాగస్వాములు కావాలి





ఐఎంఏ డాక్టర్ల బృందం సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, హాజరైన ఐఎంఏ డాక్టర్లు

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజల్లో ఆరోగ్య పట్ల అవగాహన కల్పించేందుకు రా ష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఐఎంఎ స్పెషలిస్టు డాక్టర్లు స్వచ్ఛంధంగా భాగాస్వాములు కావాలని శ్రీసత్యఆయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐఎంఎ స్పెషలిస్టు డాక్టర్ల బృందంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ డా.తిపేంద్ర నాయక్, ప్రోగ్రామం ఆర్.బి.ఎస్.కె ఆఫీసర్ డా.చెన్నారెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డా.శ్రీదేవి, ఆర్‌డిటి, ఆర్‌డిటి బత్తలపల్లి ఆసుపత్రి మేనేజర్ పవన్‌కుమార్, పుట్టపర్తి సత్యసాయి ఆసుపత్రి ప్రతినిధి డా.భరత్, ఐఎంఎ ప్రతినిధులు డా.ఎస్.వి.కె.ప్రసాద్ రెడ్డి, డా.నరసింహారెడ్డి, డా.సుప్రవీణ్, డా.షౌకత్, డా.వాసుదేవ రెడ్డి, డా.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 30 నుండి ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్యసురక్షకు ఐఎంఎ డాక్టర్లు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా జిల్లాలో వైద్యకళాశాల కొరత వల్ల ఐఎంఎ సహకారాలు అవసరమైన నేపథ్యంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి జిల్లా ప్రభుత్వ యంత్రానికి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష విధివిధానాలను కులంకుశంగా అడిగి తెలుసుకుంటున్నారని, ఇంటింటి సర్వే అనంతరం ప్రణాళిక బద్ధంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే హెల్త్ క్యాంపుల్లో అన్నిరకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారని, సుమారు 105 రకాల మందులు కూడా బాధిత రోగులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలియజేశారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో 64 రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తారని, 72 రకాల మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి వైద్యపరీక్షల అనంతరం ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆసుపత్రులకు (నెట్వర్క్) మెరుగైన వైద్య సేవలు కూడా అందించడం జరుగుతుందన్నారు. ఇప్పట ఇవరకు జిల్లాలో వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న 1.18 లక్షల మందిని గుర్తించడం జరిగిందన్నారు. అలాగే నిపుణులైన డాక్టర్ల చేత ఉచితంగా బిపి, షుగర్, రక్తపరీక్షలు, ఈసిజితో పాటు ఇతర పరీక్షలను చేసి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చేందుకు ఒక మంచి అవకాశంగా భావించి సామాజిక బాధ్యతతో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఐఎంఎ స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాలు పంచుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఐఎంఎ స్పెషలిస్టు డాక్టర్ల బృందం తమ వంతుగా సంపూర్ణ సహకారం అందిస్తామని కలెక్టర్‌కు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట

**అమడగూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

మండంలోని పూలుకుంటపల్లి పంచాయతీలోని బచ్చరవాండ్లపల్లి, గోపాల్ నాయక్‌తాండా, ఏటిగడ్డతాండ, కుమ్మరిండ్లు గ్రామాల్లో శనివారం జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్య క్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత ్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వారికి బుక్‌లెట్ అందించారు. గ్రామాల్లో వీధిలైట్లు, హౌసింగ్ బిల్లులు, పెన్షన్ల గురించి ఎమ్మె ల్యేకు గ్రామస్తులు వివరించారు.

ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరి ంచాలని ఆయా శాఖల అధికారులకు తెలియచేశారు. రాష్ట్రంలో కుతమతాలకు అతీతంగా అర్హులం దరికి సంక్షేమ పథకాలు అందుతున్నా యన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గెలిపి స్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఒ మునెప్ప, ఎంఇఒ సంపూర్ణ, కన్వీనర్ సూర్య నారాయణరెడ్డి, ఎం పిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషరెడ్డి, రాష్ట్ర వడ్డెర్ల కా ర్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, రాష్ట్ర బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, మార్కెట్ యా ర్డు వైస్‌ఛైర్మన్ నక్కల చిన్న ప్ప, ట్రాన్స్‌కో ఎఇ రామసూ రారెడ్డి, డాక్టర్ సురేష్, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్య నారా యణరెడ్డి, వైకెపి ఎపిఎం గోపాల్ అనిల్‌గుప్తా, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రం గారెడ్డి, ఆది నారాయణ, సరస్వతి, శంకర్, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, శ్రీరాములు, నారాయణ, లక్ష్మీపతి, సచివాలయం కన్వీనర్లు దాదిరెడ్డి హరి నాథ్‌రెడ్డి, మండల బూత్ కన్వీనర్ దాదిరెడ్డి నరసింహారెడ్డి, దొడ్డప్ప, డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, డీలర్లు ఉత్త ప్ప, నాగరాజు, ఆది, సుధాకర్, రాజు, మండల కో ఆప్షన్ మెంబర్ ఖాజా పీర్, కాసుల శంకర, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, సిబ ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

02ATP23_02ATP23.qxd 23-09-2023 PM 10:55 Page 1



## ముద్దిరెడ్డిపల్లిలో కోలాహలంగా వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు, శోభాయాత్రలో నృత్యం చేస్తున్న వైసిపి నేత ఆనంద్

**హిందూపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో శనివారం కోలాహలంగా వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు జరిగాయి. మైలారాపురం, ముద్దిరెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన విగ్రహాలను శోభాయాత్రతో ప్రధాన వీధుల్లోకి రాగానే యువత డిజె మ్యూజిక్‌తో డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. వారితో కలిసి స్థానిక వైసిపి నాయకులు డిసి ఆనంద్‌బాబు స్టెప్పులు వేశారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన యువతకు, ప్రజలకు డిసి ఆనంద్ సొంత ఖర్చుతో మూడు వేల కూల్‌డ్రింక్ బాటిళ్లను అందచేయడం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఎస్ వారంలో రద్దు చేస్తామన్న హామీ ఏమైంది



వినతిపత్రం అందచేస్తున్న ఉపాధ్యాయులు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు తాము అధికారంలోకి వచ్చాక సిపిఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైంది అని ఉపాధ్యాయ సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని శనివారం ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకుడు ఆంజనమూర్తి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆ స్థానంలో జిపిఎస్‌ను తీసుకురావడం దుర్మార్గమని ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ జిపిఎస్‌కు ప్రత్యామ్నాయం ఓపిఎస్‌ను కొనసాగించాలని వారు కోరారు. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు అంతా పోరాటం చేసి ఓపిఎస్‌ను సాధించుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగర్జున, జనార్దన్, గోపాల్‌నాయక్, రవి, శేఖర్, నారాయణస్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరవ రోజు ప్రత్యేక పూజలు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



హిందూపురం పట్టణ వ్యాప్తంగా వాడవాడలా వెలసిన గణనాథులు శనివారం ఆరవ రోజు ప్రత్యేక పూజలు అందుకున్నారు. పట్టణంలోని గణపతి మండపాల్లో భక్తులు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీకంఠపురంలోని శివసిద్ధివినాయక సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపయ్యకు సాయంత్రం భక్తులు వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నారాయణసేవ

**హిందూపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



అన్నదానం చేస్తున్న దృశ్యం

హిందూపురం శ్రీసత్య సాయి సేవా సమితి ఆధ్వ ర్యంలో శనివారం హిందూపురం పట్టణంలోని ఎన్‌టి ఆర్ కూడలి వద్ద నారాయణ సేవ పేరుతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్థానిక ప్రజలకు ఆహారాన్ని పంపిణీ చేశారు.

## అరుణాచల గిరి కోసం ప్రత్యేక బస్సు

**లేపాక్షి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

హిందూపురం డిపో నుండి ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదక్షిణ కోసం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని ఆర్టీసి డిపో మేనేజర్ హంపన్న, లేపాక్షి కంట్రోలర్ బాష తెలిపారు. ఈ బస్సు సెప్టెంబర్ 28న సాయంత్రం 5 గంటలకు హిందూపురంలో బయలుదేరి సెప్టెంబర్ 29న ఉదయం 3 గంటలకు అరుణాచలం చేరుతుందన్నారు. గిరి ప్రదక్షిణ తరువాత మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి శ్రీపురం గోల్డెన్ టెంపుల్‌ను దర్శించుకుని మరుసటి రోజు 4 గంటలకు హిందూపురం చేరుతుందన్నారు. టికెట్ ధర ఒక్కొక్కరికి 1320 రూపాయలు (రిజర్వేషన్‌తో కలిపి)గా నిర్ణయించడమైందన్నారు. ముందస్తు రిజర్వేషన్ సదుపాయం వుందన్నారు. కావునా భక్తులు, తీర్థయాత్ర అభిలాషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అదనపు సమాచారం కోసం 7382861308, 8977225997, 7382863007, 9959225858కు సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**బత్తలపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



మృతి చెందిన సాంబశివ

కుటుంబంలో నెలకొన్న కలహాలతో కలత చెందిన వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన దేరంగుల సాంబశివ (25) ఆటో డ్రైవర్‌గా వుంటూ కుటుంబంతో కలసి జీవనం సాగిస్తున్నాడు. అయితే రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య శ్రీనిజతో గొడవలు పడుతుండేవాడన్నారు. ఇది భరించలేని భార్య వారం క్రితం భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లిందన్నారు. వారం రోజుల నుండి సాంశివ భార్యకు ఫోన్ చేస్తున్నా ఎత్తకపోగా ఫోన్‌నెంబరు బ్లాక్ లిస్టులో పెట్టినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం భార్య పుట్టినిళ్లు అయిన కదిరికి వెళ్లి మాట్లాడేందుకు భర్త ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడంతో తన కూతురైన నాలుగేళ్ల చిన్నారి అక్షరను చూపించమన్నా చూపించక పోవడంతో మనస్థాపానికి గురైనట్లు తెలిపారు. దీంతో బత్తలపల్లిలోని తన ఇంటికి వచ్చిన సాంబశివ తన సోదరికి ఫోన్‌చేసి విషయం తెలిపి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలియజేశాడన్నారు. శనివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అనంతపురంలో పూలవ్యాపారం చేసుకుంటున్న సాంబశివ తల్లిదండ్రులు బత్తలపల్లిలోని ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. విషయాన్ని పోలీసులకు తెలపడంతో వారు వచ్చి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి, మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు ఏరకు కేసు నమోదు చేసుకున్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథులు

**లేపాక్షి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో వినాయక నిమజ్జనం శనివారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లేపాక్షి భజన మందిరం ఎస్‌సి కాలనీ పాత లేపాక్షి నంది విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వాహనాల్లో వుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అడుగడుగునా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిజెలను ఏర్పాటు చేసుకుని యువతీ యువకులు నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ గణేష్ ప్రతిమలను ప్రధాన రహదారి గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆయా ప్రాంతాల విగ్రహాలను వందలాది మంది భక్తజన సందోహం మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా ఆయా విగ్రహాల నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎస్‌ఐ సర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆరు రోజుల పాటు విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం రాత్రి గణేష్ విగ్రహాల ఊరేగింపు అనంతరం లేపాక్షి పెద్దచెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలకై విశేష పూజలు



విశేష పూజలను నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త**

మండల పరాధిలో ఆలద పల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు చంద్రబాబు విడుదల కావాలని శ్రీ శనీశ్వరస్వామి దేవాలయం,శ్రీ వీర స్వామి దేవాలయం,కరియమ్మ దేవాలయం నందు విశేష పూజా కార్యక్రమాలను మాజి ఎమ్మెల్యే ఈరన్న సమక్షంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు విడుదల కావాలని దేవాలయం నందు టెంకాయలను కోట్టారు.ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సైకో పాలనతో చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం విడ్డూరంగా ఉందన్నారు.అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి సత్వరమే చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వీఎం పాండుగంగప్ప,ఉగ్రనరసింహులు,హనుమంతనపల్లి తిమ్మేగౌడ్,మాజి ఎంపిటిసి మంజునాథ్,ఆలదపల్లి నరసింహమూర్తి,బిఎల్ఆర్ వీరకేతరాయ, విరపసముద్రం ప్రకాష్,జయరామప్ప,కెంచప్ప,మధు,మాజి డిలర్ ముద్దన్న,తిప్పేస్వామి,హనుమంతరాయ,కృష్ణప్ప, గౌరిరప్ప,ఈశ్వరప్ప, రంగనాథ్‌లతో పాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలను నిర్వహించారు.

## అంగన్వాడి సెంటర్ల ఆకస్మిక తనఖీ

**అమరాపురం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త**



పాఠశాలను తనఖీ చేస్తున్న ఎంపిపి

అమరాపురం మండలం మద్దనకుంట గ్రామంలో ఉన్న పాఠశాల అంగన్వాడి సెంటర్లను ఆకస్మికంగా తనఖీ నిర్వ హించిన ఎంపిపి ఈరన్న, ఎంపిటిసి హనుమంత రాయప్ప, వారు పాఠశాలలో గోరు ముద్దను పరిశీలించారు. తదనంతరం అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి పిల్లల హాజరును అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా అంగన్వాడి వద్ద మురికి కాలువ నీరు నిల్వ ఉండి వాసన రావడం వల్ల పిల్లలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని గమనించిన ఎంపిటిసి హనుమంతరాయప్ప,ఎంపిపి దృష్టికి తీసుకురావడం ద్వారా తక్షణం పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## బొజ్జగణపయ్యకు ఘనంగా పూజలు

**అగళి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళి బసవన గుడిలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామిని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రతిరోజు గణపయ్య పూజను భక్తి శ్రద్దలతో మంత్రాలు వల్లె వేస్తూ పూజలు నిర్వహించారు. మహామంగళ హారతి అనంతరం ఆలయ మండలి వారు భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## ఇంటింటా సర్వే ముమ్మరం

**అగళి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



చికిత్స నిర్వహిస్తున్న దృశ్యం

డా.శివానంద ఆదేశాల మేరకు ఇంటింటా వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. బిపి, షుగర్‌తో పాటు రక్త పరీక్షలు చేయడం మలేరియా, డెంగ్యూ లాంటివి గుర్తించి విషయం తెలుసు కున్నారు. 30వ తేది అగళి ఉన్నత పాఠశాలలో రోగాలు ఉన్నవారు చికిత్సలు చేయించుకోవాలని డా.శివానంద తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌ఓలు లక్ష్మిదేవి, గంగిరెడ్డి,నరసరెడ్డి,ఆశావర్కర్లు మహాలక్ష్మి, గంగన్న, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయండి

**అగళి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ మడకశిర నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నిరసిస్తూ సోమవారం ఉదయం ముత్తేపల్లి గేటు నుంచి ఎంఎంపాళ్యం బెస్తాపురయ్య స్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా పాదయాత్ర



పాదయాత్ర చేపట్టిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగు తమ్ముళ్లు

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామస్థాయిలో కూడా సంపూర్ణ బంద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ స్థాయిలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుంచి చందకర్ల గ్రామం వరకు పాదయాత్ర చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు చేసిన సందర్భంగా ఐదు మండలాల నుంచి తెలుగు తమ్ముళ్లు ఈ నిరసన కార్యక్రమం పాల్గొంటూ పాదయాత్ర చేపట్టారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొందరగా బయటికి రావాలని చందచర్ల గ్రామంలో ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ పార్థసారధిరెడ్డి, మండల పట్టణ కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధయక్షులు భక్తర్, కల్లుమరి సర్పంచు నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, నాయకులు డా.కృష్ణమూర్తి, రంగేగౌడ్, మాజీ సర్పంచు అంజి, కౌన్సిలర్లు ఉమాశంకర్ శ్రీనివాసులు, శీనప్ప, జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు, మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ ఎక్కిన వైకాపా నాయకులు



టీడీపీలోకి చేరుతున్న వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

వైసిపి పాలనలో మడకశిర నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అంటూ వైకాపా పార్టీ వీడి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, నియోజకవర్గ అబ్జర్వర్ పార్తసారదిరెడ్డిలు సమక్షంలో పాపపు పార్టీని వీడిన వారికి పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి చేశారు. శనివారం మడకశిర మండల పరిధిలోని చందకచర్ల పంచాయితీలో వైకాపా పార్టీకి చెందిన రామన్న, వెంకటేషులు, పాపన్న తిమ్మప్ప, నాగరాజు, రామాంజి భీమన్న, బీరప్ప, మరుపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు టిడిపి పార్టీలో చేరారు. అనంతరం తెలుగుదేశం పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పాలన రాక్షస పాలన కొనసాగుతుందన్నదని రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అంటూ మండి పడ్డారు. మడకశిర నియోజకవర్గంలో వైసీపీ నాయకులకు కానీ కార్యకర్తలకు గానీ వైసీపీ పార్టీ ఏమి చేయలేదని అభివృద్ధి శూన్యమన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరామని తెలిపారు.

## సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం ఓపిఎస్ మాత్రమే



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు

**పెనుకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం ఓపిఎస్ మాత్రమేనని ఫ్యాప్టో నాయకులు అన్నారు. శనివారం జిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత పెన్షన్ విధానం కావాలని కోరుకుంటున్నామన్నారు. జిపిఎస్ విధానాన్ని అమలు చేయడానికి క్యాబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. తహశీల్దారు సురేష్‌బాబుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్, కోచైర్మన్‌లు కోడూరు శ్రీనివాసులు, సుధాకర్, ప్రభాకర్, రఘునాథ్‌రావు, రమేష్, జవ్వాజినాగరాజు, రవీంద్రనాథ్, ఉపేంద్ర, వెంకటరమణనాయక్, గోపాల్, సోమశేఖర్, రంగేష్, కేశప్ప పాల్గొన్నారు.

### శ్రీ సత్యసాయి జిల్లా ఉద్యోగులకు

## 16% హెచ్‌ఆర్‌ఎ గెజిట్ విడుదల

**పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రానికి 8 కిలో మీటర్ల పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్అరుణ్‌బాబు 16% వర్తింపజేస్తూ గెజిట్ జిల్లా కలెక్టర్ విడుదల చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సత్యసాయి తాలూక, వైఎస్‌ఆర్‌టిఎఫ్, పిఆర్‌టియు నాయకులు పి.వి.రమణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి తదితరులు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు జీవోఎంఎస్‌నెంబర్ 69 అనుసరించి జూన్ 1, 2023వ తేది నుండి 16 శాతం ఇంటి అద్దెనుచెల్లిస్తున్నారని, కానీ జిల్లా కేంద్ర కార్యాలయం కాకుండా ఇతర కార్యాలయ పరిధిలో పని చేస్తున్న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కేంద్ర కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులతో సమానంగా 16% హెచ్‌ఆర్‌ఎ చెల్లించవలసిందిగా గత మూడు నెలలుగా జిల్లా కలెక్టర్ దృష్టికి ఎపిఎన్‌జివో, ఎపిఎస్‌ఆర్‌టిసి, ఎన్‌ఎంయుఎ సంఘం తీసుకురావడం జరిగిందన్నారు.ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు 16% వర్తింపజేస్తూ గెజిట్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు కలెక్టర్‌తో పాటు జిల్లారెవెన్యూ అధికారి పి.కొండయ్య, జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫసీర్, ఆర్అండ్‌బి ఇఇ, ఎపిఎన్‌జివో సంఘం, ఎపిఎస్ ఆర్‌టిసి నేషన్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత న్యాయ సేవా సదస్సు



ఉచిత న్యాయ సేవా సదస్సును నిర్వహిస్తున్న దృశ్యం

**రామగిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

రామగిరి మండలం గరిమేకలపల్లి గ్రామంలో మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు ఎస్.వహీద ఆధ్వర్యంలో ఉచిత న్యాయసేవా సదస్సు కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సొసైటీ పాలక వర్గం, సిబ్బంది సమాజంలో బాల్య వివాహాల పాత్ర, కులమత బేదాల గురించి ఒక నాటిక రూపంలో ప్రదర్శించడం జరిగింది. అలాగే సొసైటీ ప్రధాన కార్యనిర్వహణాధికారి బి.కాంచన సమాజంలో మహిళల పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ సిఇఓ కవిత, టింబక్టు కలెక్టివ్ ప్రోగ్రాం అసోషియేట్‌గౌరి, మహాశక్తి సిఇఓ రమీజ, ఆదిశక్తి సొసైటీ సిబ్బంది ప్రమీళ, అరుణ తదితరులు హాజరయ్యారు.

## భక్తుల్ని అలరించిన 'పంచకోశలు...సాయిసంస్థలు'

### -మెదక్‌జిల్లా భక్తుల సాంస్కృతిక కార్యక్రమాలు



మెదక్‌జిల్లా బాలవికాస్ విద్యార్థుల సాంస్కృతిక నృత్యం, పంచకోసల నాటిక దృశ్యం

**పుట్టపర్తి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

పంచకోశాలు సాయి సంస్థలు తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి మెదక్ జిల్లా సాయి భక్తులు బాలవికాస్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యం నాటిక భక్తుల్ని అలరించింది. పర్తియాత్రలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా సాయి భక్తులు ప్రశాంతి నిలయంలో వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పంచకోసలు సాయి సంస్థలు అనే సంభాషణ నాటిక ఆద్యంతం ఆహుతులను అలరించింది. భగవాన్ సత్యసాయి బాబా వారు ఆచరించి మానవాళికి ప్రభోధించిన నీతి సూత్రాలను నాటిక ద్వారా అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్.జె.రత్నాకర్ దంపతులు భక్తులకు బహుమతులు ప్రసాదాలు అందజేశారు.

## శివుని తనయా.. గంగ ఒడిలో సేరదీరవయ్యా...

### -ఎనుములపల్లిలో ఘనంగా గణేష్ నిజ్జనం

**పుట్టపర్తి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



ఎనుములపల్లిలో గణేష్ ఊరేగింపు దృశ్యం

శివుని తనయా..వినాయకా...అమ్మలాంటిఅమ్మ గంగమ్మ ఒడిలో సేదదీరవయ్యా...అంటూ భక్తులు గణేష నిమజ్జనం నిర్వహించారు. పుట్టపర్తి మున్సిపాలిటి పరిధిలోని ఎనుములపల్లిగ్రామంలో ఐదు రోజులు గణనాథునికి పూజలు నిర్వహించారు. శనివారం ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. వాడవాడలా నెలకొల్పిన గణేష్ ప్రతిమలను ట్రాక్టర్లు, ఎద్దుల బండి ఎక్కుపెట్టి డబ్బులు మేళ తాళాలు గణేష్ భక్తి విభావరి, డిజెలు హోరెత్తిన గణేష్ మహారాజ్‌కు జేజేలు అంటూ యువత ఉరకలేసిన ఉత్సాహంతో ఊరేగింపులో పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ హోళీ వేడుకలనుమైమరింపించేలా స్త్రీ పురుషులు వేడుకల్లో పాల్గొన్నారు. నిమజ్జనానికి ముందు రోజు రాత్రి కురిసిన భారీవర్షానికి పవిత్ర చిత్రావతి నది పొంగి ప్రవహించింది. గణనాథుడే స్వయంగా తన నిమజ్జనానికి చిత్రావతి నదిని జలకళతో నింపాడని భక్తులు భావించారు. ఇదే నదిలో గణనాథుని ఉత్సవ మూర్తుల విగ్రహాలను నిమజ్జనం చేశారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

**కనగానపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



ఎంఈఓ-2 శ్రీదేవికి వినతిపత్రం అందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

ఈ నెల 25వ తేదిన విజయవాడలో జరిగే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఎంఈఓ-2 శ్రీదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంఈఓ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ముసాయిదా బిల్లులో సమగ్రశిక్ష అభియాన్ కెజిబి ఉద్యోగులను రెగ్యులైజ్ చేయాలని పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే అందించాలని ఈనెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక సెలవులు పెట్టి విజయవాడ ధర్నా చౌక్‌లో సత్యాగ్రహ దీక్షలో పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామన్న, అకౌంటెంట్ బుల్లె రాజేష్‌బాబు, డిటిఈఓ నారాయణస్వామి, సిఆర్‌ఎంటిలో మారుతి ప్రసాద్‌రెడ్డి, వరలక్ష్మి, ఐఈఆర్టి జగదీశ్వరయ్య, మెసెంజర్ రామ నాగేష్ పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుకై ప్రత్యేక పూజలు



స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గుండుమల

**గుడిబండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని పిసిగిరి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామికి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. నారా చంద్రబాబుఅక్రమ అరెస్టును ఖండిస్తున్నామని, చంద్రబాబునాయుడు కడిగిన ఆణిముత్యంలా రిమాండ్ నుంచి బయటికి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 216 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారధిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాస్, మూర్తి, కౌన్సిలర్ ఉమాశంకర్, మాజీ ఎంపిపి ఎస్‌హెచ్ రాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, మాజీ సర్పంచు సన్నమారప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు బోర్‌వెల్ రంగనాథ్, తిప్పేస్వామి, హనుమంతు, రంగనాథ్, నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు బాలకృష్ణ, తిప్పేస్వామి, సిటీ స్వామి, సిద్దప్ప, అంపన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉదారత్వాన్ని చాటిన విద్యార్థులు



ఉపాధ్యాయులకు విరాళాన్ని అందిస్తున్న విద్యార్థులు

**గుడిబండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

గుడిబండ మండల కేంద్రంలోని రవీంధ్ర భారతి పాఠశాలలో చదువుతున్న దాసరపల్లి గ్రామానికి చెందిన మనోహర్ ఇటీవల అనారోగ్యం భారినపడి బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా అదే పాఠశాలలో చదువుతున్న కెఎన్ పల్లి గ్రామానికి చెందిన ముకుంద రాజ్, యోగసాయి తన మిత్రుడు మనోహర్ చికిత్స నిమిత్తం తాము పొదుపు చేసుకున్న హుండ్లీఓ ఉన్న 2468 రూపాయలను సహాయంగా అందించారు. ఈ సందర్భంగా అన్నదమ్ములైన ముకుంద్ రాజ్, యోగసాయిల సహృదయాన్ని శ్రీరవీంధ్ర విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతన్నల నేస్తం ఆర్బికేలు - ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు ఆర్బికేల ద్వారా భరోసాను కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సచివాలయం 4 సమీపంలో ఉన్న రైతుభరోసా కేంద్రాన్ని ఆయనతోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ ప్రారంచించారు. వాటితోపాటు కొత్తపల్లి రోడ్డు సమీపంలో ఉన్న సొసైటి(పి.ఏ.సి.యస్)ఆధ్వర్యంలో నూతనంగా వ్యవసాయ మార్కెట్ గొడౌన్ కు భూమిపూజ నిర్వహించారు. ఫేస్ 2లో భాగంగా రూ.70 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపడుతామన్నారు. అనంతరం వారు మాట్లడుతు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన రైతుభరోసా కేంద్రాల వల్ల రైతులకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయం సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కేంద్రా ల ద్వారా ప్రభుత్వం అంది స్తుంద న్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుల ప్రయోజ నాలకోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. జగనన్న ప్రభుత్వం రైతన్నల సంక్షేమ ప్రభు త్వమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు, అదికారులు, సచి వాలయం సిబ్బంది, వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



రైతుభరోసా కేంద్రం ప్రారంబోత్సవంలో పాల్గొన్న నాయకులు

## కురుకుంట లే ఆవుటును సందర్శించిన కలెక్టర్ ఎమ్.గౌతమి

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

శరవేగంగా ఇళ్ల నిర్మాణం చేపట్టి డిసెంబర్25 నాటీకి నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి అధికారులను ఆదేశించారు. శనివారం అనంత రూరల్ మండలర కురుకుంట లే ఆవుట్లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కింద ప్రత్యేక దృష్టి సారించి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కురుకుంట లేఔట్‌లో మొత్తం 863 పట్టాలు ఇవ్వగా ఇందులో 750 ఇళ్లు మొదలు పెడుతుండగా 300 ఇళ్ల నిర్మాణం జరుగుతుందని అందులో 200 ఇళ్లు బుస్మేంట్ స్థాయికి చేరుకోగా, మరో 100 ఇళ్లు లింటేల్ లెవెల్‌లో నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆర్డీటీ వారి ఆధ్వర్యంలో ఆప్షన్ 3 కింద కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణం డిసెంబర్25 నిటీకి తప్పని సరిగా పూర్తి చేయాలన్నారు.సకాలంలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఇళ్లను లబ్దిదారులకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికాలను ఆదేశించారు.ఇళ్ల నిర్మాణంపై నిరంతరం పర్యంక్షణ చేయాలన్నారు. లేఔట్‌లో అవసరమైన మౌళిక సదుపాయాలు కూడా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హౌసింగ్ పిడి కేశవ నాయుడు, ఆర్‌డిఓ మధుసూధన్, తహశీల్దార్ శ్రీధర మూర్తి, హౌసింగ్ డిఈ కృష్ణారావు, ఈఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



లే ఆవుట్‌లో పర్యటిస్తున్న కలెక్టర్ ఎమ్.గౌతమి,అధికారులు



హౌసింగ్ ప్లాన్ పరిశీలిస్తున్న కలెక్టర్

## కోనేరును పరిశీలించిన దీపికావేణు



కోనేరును పరిశీలిస్తున్న దీపికావేణు, అధికారులు

హిందూపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

హిందూపురం పట్టణం గుడ్డం రంగనాథస్వామి ఆలయం సమీపంలో గల కోనేరును శనివారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం జరిగే వినాయకుని నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కోనేరు వద్ద జరిగే నిమజ్జనం కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్‌మాజీచైర్మన్ విద్యాసాగర్, కౌన్సిలర్లు పార్వతి నాగరాజు, ఆసిఫ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి
### -కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,

సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రె డ్డి పేర్కొన్నారు. శనివారం పట్ట ణంలోని 26వవార్డులో జరుగు తున్న జగనన్న ఆరోగ్య సురక్ష డోర్ టు డోర్ కార్య క్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్బంగా ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా వార్డులోని అండర్‌డ్రైనేజి పైపు ల్లో పేరుకపోయిన పూడికతీత పనులను పరిశీలించారు. అదేవిధంగా వార్డు లోని ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న హర్షవర్ధన్‌రెడ్డి

## బాబు విడుదల కావాలని అజ్మీర్‌దర్గాలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ ప్రార్ధనలు

కదిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు త్వరగా బయటకు రావాలని దేశంలోని ప్రఖ్యాతి గాంచిన సూచి గురువు ఆరాదిం పబడుతున్న అజ్మీర్‌లోని శ్రీహజ రత్ ఖాజాగరి బుల్ నవాబ్ ఔలియా రహంతుల్లా అల్లాహ్ దర్గాలో కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా ప్రార్ధనలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు అక్రమ కేసుల నుంచి బయటకు రావాలనిరెట్టింపు ఉత్సాహంతో రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్య మంత్రి పదవిని అధిరోహించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చాలని, ఖాజా గరీబ్‌ఉన్ నవాజ్ ఔలియాద్వారా అత్తార్ చాంద్‌బాషా అల్లాహ్‌ను వేడుకున్నారు. దర్గాలో చదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్ర మంలో మైనార్టీ నాయకులు, దర్గా మత పెద్దలు పాల్గొన్నారు.



చదర్ సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తర్

## ఆక్రమణలదారుల నుండి ప్రభుత్వ భూమికి విముక్తి

నంబులపూలకుంట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:

మండలంలోని మిట్టక్రింద ఉన్న 766 ప్రభుత్వ భూమిలో ఆక్రమణలదారులు అక్రమంగా కట్టడాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అక్రమ కట్టడాలు అధికారులకు, నాయకులకు తలనొప్పిగా తయారవ్వడంతో శుక్రవారం స్థానిక ప్రజాప్రతి నిధులు, మండల అధికారుల సమక్షంలో జేసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్బంగా తహసిల్దార్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఆక్రమించినా, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టినా, దొంగ పట్టాలు సృష్టించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎంపిడిఓ ఆదినారాయణ, డిప్యూటి తహసిల్దార్ రవినాయక్, మండల సర్వేయర్ అశోక్, గ్రామ సర్వేయర్ ఉపేంద్ర, మండల ఏఈరెడ్డి వర్రప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ సెక్రటరీ రమేష్, ఎంపిపి రాము, సర్పంచ్ అంజినేయమ్మ, వైసిపి నాయకులు, విఆర్ఓ, విఆర్‌ఏలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జేసిబి సహాయంతో అక్రమ కట్టడాలు తొలగిస్తున్న అధికారులు

## వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయం - నిరాహార దీక్షలో టీడీపీ నాయకులు

కదిరి,

సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో ప్రజలే వైఎస్ ఆర్‌సిపికి తగిన గుణపాఠం చెప్పా పరిస్థితి ఆసన్నమైందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రిలే దీక్ష కొనసాగింది. దీక్షలో నల్లచెరువు మండలానికి చెందిన కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. చంద్రబా బునాయుడు ఎలాంటి తప్పు చేయలేదని, కడిగిన ముత్యంలా విముక్తి కలుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు నాగభూషణనాయుడు, దాదెం శివారెడ్డి, లక్ష్మీపతినాయుడు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నిరాహార దీక్షలో కూర్చున్న టీడీపీ నాయకులు

## జిపిఎస్ రద్దు ఓపిఎస్ ముద్దు

కదిరి,

సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

జిపిఎస్ రద్దు ఓపిఎస్ ముద్దు అంటూ ఉద్యోగ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో శనివారం ఆర్అండ్‌బి బంగ్లాలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి త్రిమూర్తి, రాజశేఖర్, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, రవినాయక్, ఏటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఖాదర్‌వలి, ఏపిసిపిఎస్‌ఈఎ నాయకులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

## యల్లనూరులో టిడిపి ఆధ్వర్యంలో దీక్ష

యల్లనూరు,

సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వెళ్లే దారిలో శనివారం టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు తాడిపత్రి మున్సిప ల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హాజరై దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసులరెడ్డి, దొడ్లో సుబ్బరాయుడు, రవీంద్రారెడ్డి, మోహన్‌నాయుడు, జనార్ధన్‌రెడ్డి, భైరవ, పాండు, తదితరులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న టిడిపి నాయకులు

## వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

అమడగూరు,

సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన మారేపల్లి బైరెశెట్టి మాతృమూర్తి నారాయణమ్మ ఇటీవల మృతి చెందడంతో శనివారం ఆమె వైకుంఠ సమారాధన కార్యక్ర మానికి మాజీ మంత్రి, తెలుగు దేశం పార్టీ పుట్టపర్తి నియోజ కవర్గం ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. అనంతరం పల్లె బైరెశెట్టి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజారెడ్డి, టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనాయుడు, బోడెప్ప, కృష్ణప్ప, సప్లయర్ రాము, తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పల్లె రఘునాథరెడ్డి

## జెకెపల్లిలో భూ రీ సర్వేను పరిశీలించిన ఆర్డీఓ

అమడగూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని జెకెపల్లి పంచాయతీలోని ఆయా గ్రామా ల్లో శనివారం నిర్వహించిన భూ రీసర్వేను కదిరి ఆర్డీఓ రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు రీ సర్వే పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఈశ్వరయ్య, విఆర్ఓ లక్ష్మీనరసప్ప, సర్వే రాఘవేంద్ర, విలేజ్ సర్వేయర్ మహేష్, సచివాలయం విఆర్‌ఎలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భూ సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ

## జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కెకెఎన్ అన్బురాజన్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రంథాలయాన్ని సందర్శించాలని కోరారు. అలాగే ఎస్పీ మాట్లాడుతూ.. గ్రంథాలయాలలో ఏమేం పుస్తకాలు లభిస్తాయని చైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్

## పారిశుద్ధ్య మెరుగునకు ప్రజా సహకారం అవసరం

అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

నగరంలో పారిశుద్ధ్య మెరుగునకు ప్రజా సహకారం అవసరమని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరపరిధిలోని లక్ష్మినగర్ జన్మభూమి పార్కులో స్వచ్ఛత లీగ్-2లో స్వచ్ఛతా హీ కార్యక్రమంలోభాగంగా పార్కును శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ పరిధిలో ఇండియన్ స్వచ్ఛత లీగ్-2లో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్ర మాలు విస్తృతంగా జరుగుతున్నాయని నగర మేయర్ పేర్కొన్నారు. గతంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మాత్రమే పారిశుద్ధ్య అవగాహన కార్యక్రమాలలో పాల్గొనే వారన్నారు. మేధావులను ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నార. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు చింతలకుంట మధు, ఖాజా, నాగార్జునరెడ్డి, రఫిక్, హిదాయతుల్లా, ఎస్ఈ నాగమోహన్, ఈఈలు సూర్యనా రాయణ, సుధారాణి, డిఈలు సుభాష్, రాం ప్రసాద్‌రెడ్డి, ప్రసన్న లక్ష్మి, ద్రాక్షాయని, నగర పాలక సంస్థ కార్యదర్శి సంగం శ్రీనివాసు లుతోపాటు సచివలాయం సిబ్బంది పాల్గొన్నారు.



స్వచ్ఛతహీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మేయర్

## రాష్ట్రంలో అరాచక పాలన - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రస్తుతం అరాచకపాలన జరుగుతోందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెదేపా పార్టీ కార్యాలయం ముందు 11వ రోజు జరిగిన మేముసైతం బాబుకోసం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పల్లె మాట్లాడుతూ, చంద్రబాబును అరెస్ట్ చేయించి సైకో జగన్ రాక్షస ఆనందం పొందుతున్నాడని పల్లె విమర్శించారు. వేలాది కోట్లు ప్రజా ధనం దోచుకొని జగన్ 16 నెలలు జైలు జీవితం గడిపాడని, చంద్ర బాబు ఒక నెల రోజులైనా జైలులో పెట్టాలని ఈ సైకో జగన్ కుట్రలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. చంద్ర బాబు అరెస్ట్ పట్ల ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నా వీటిని ఏమీ పట్టించుకోకుండా జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అప్ప టి వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు రామాంజినేయులు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫి, జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, విజయ్‌కుమార్, బుక్కపట్నం మల్రెడ్డి, కొత్తచెరువు రామకృష్ణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, సాలక్కగారి శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్‌టి సెల్ కార్యదర్శి కాలే నాయక్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు ప్రవీణ్, శ్రీనివా సులు, మహిళా నాయకురాళ్ళు యశోదమ్మ, చెన్నకృష్ణమ్మ, ఎల్లమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

## అర్బన్ లింక్ రోడ్డు పనులు పూర్తి చేసేందుకు చర్యలు - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

నగరంలోని అర్బన్ లింక్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జాతీయ రహదారి 42 అర్బన్ లింక్‌రోడ్డుకు సంబంధించి 3జి ఎంక్వయిరీ సమావేశా న్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 42 అర్బన్ లింక్‌రోడ్డుకు సంబంధించి భూసేకరణపై నెలకొన్న సందేహాలను నివృత్తి చేశారు. ఇందులో భాగంగా 3జి ప్రపోజల్ ఫైనల్ అయిన తరువాత అవార్డు స్టేజికి వెళ్లడం జరుగుతుందన్నారు. లక్ష్యం మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వచ్చే నెలరోజుల్లో అవార్డు ప్రక్రియను పూర్తి చేసి భవన యజమానుల నుండి అకౌంట్ వివరాలు తీసుకుని నష్టపరిహారం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ మధు సూదన్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ రమణారెడ్డి, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, వివిధ శాఖల అధికా రులు, పట్టాదారు, భవన యజమానులు, తదితరులు పాల్గొ న్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

## వేతనాలు పెంచాలని మున్సిపల్ శాఖ మంత్రికి వినతి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మున్సిపల్ పాలకవర్గ సభ్యులందరికీ వేతనాలు పెంచాలని రా ష్ట్ర మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు మడకశిర పాలక వర్గ సభ్యులు వినతిపత్రం అందజేసి కోరారు. శనివారం అమరావతిలో మడకశిర 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర రమేష్‌లతో పాటు మరికొందరు పాలక వర్గ సభ్యులు మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కలిసి మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లకు ప్రభుత్వం ప్రస్తుతంచెల్లిస్తున్న వేతనాలు తక్కువగా ఉన్నాయని, మార్కెట్‌లో నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా తమకు చెల్లిస్తున్న వేతనాలు సరిపడడం లేదని కావున తమ వేతనాలు పెంచి ఇవ్వాలని కోరినట్లు మడకశిర నగర పంచాయితీ కౌన్సి లర్లు తెలిపారు. ఇందుకు స్ప oదించిన మంత్రి ఆదిమూ లపు సురేష్ ఈ విషయాన్ని ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి దృ ష్టికి తీసుకొని పోయి చర్చించి చర్యలు తీసు కుంటామని మున్సి పల్‌శాఖ మంత్రి ఆది మూలపు సురేష్ తెలియజేసి నట్లు వారు తెలి పారు. వీరితోపాటు మాజీ కౌన్సిలర్ నారాయణప్ప, కెంపన్న తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ శాఖ మంత్రికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం
### - ప్రభుత్వ విద్యాసలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

భూ సమస్యల శాశ్వత పరిష్కారమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విద్యా సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని 85 నిట్టూరు గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కూడా ఇంత పెద్దస్థాయిలో భూ రీసర్వే చేపట్టడం లేదన్నారు. ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా అక్రమాలకు తావులేకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవరు ట్యాంపర్ చేయ లేని విధంగా ఉచితంగా భూ హక్కు పత్రాలను అందిస్తున్నామన్నారు. అనంతరం 359 మంది రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాలను లబ్దిదారులకు ఆయన అంద చేశారు. ఈ కార్యక్ర మంలో తహ శీల్దార్ సుమతి, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



భూహక్కు పత్రాన్ని అందచేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

పుట్లూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ శనివారం బిజెపి మండల అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యవసాయా ధికారి కాత్యాయినికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పుట్లూరు చెరువు కట్ట కింద దాదాపు 70 ఎకరాల్లో చాలా మంది రైతులు పొద్దుతిరుగుడు పంట సాగుచేశారన్నారు. చెరువుకట్ట కింద పొలాల్లో జోములు ఎక్కడం వల్ల మే నెలలో పంటలు వేయడం జరిగిందన్నారు. పంట కోతకు వచ్చే సమయానికి గాలి, వాన వచ్చి పంట విరిగి తెట్టె నానడం జరిగిందన్నారు. దీంతో పంట దిగుబడి చాలా తక్కువగా వచ్చి పెట్టుబడులు కూడా రాలేదన్నారు. రైతులు, బిజెపి నాయకులు కలిసి మండల వ్యవసాయాధికారిని సంప్రదించి ఈ పంటకు ఈ క్రాప్ బుకింగ్ చేసి ఇన్సూరెన్స్ వర్తించేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్‌పి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, ఎం.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఆర్ఎస్ ఎస్ కార్యకర్త వి.చెన్నారెడ్డి, రైతులు రాజశేఖర్‌రెడ్డి, ఓబులేసు, లింగమయ్య, హనుమంతరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

## సజావుగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

యల్లనూరు,

సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఇటీవల జాతీయ ఉపాధి హామి పథకంపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి ఆ పథకం పనుల్లో తేల్చిన తనిఖీ నివేదికపై శనివారం మండల కేంద్రలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద నిర్వహించిన బహిరంగ ప్రజావేదిక సజావుగా ముగిసి oది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ పిడి సుధాకర్‌రెడ్డి, అంబుడ్స్‌మెన్ మధుసూదన్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మహమ్మద్‌పర్వీన్ హాజర య్యారు. అనంతరం అధికారుల ముందర తనిఖీ బృందం వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఆడి ట్‌లో వచ్చిన వాటిని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి వెంకట రత్నం, ఎంపిపి గంగాదేవి, ఎంపిడిఓ వీరాజు, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, ఎపిఓ షబ్బీర్‌బాషు, టెక్నికల్ అసిస్టెంట్లు జయరామ్, శంకర్, ప్రతాప్, అదిల్, శీన, ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటరా మిరెడ్డి, చింతలయ్య, హనుమంతు, నరేంద్ర, నరేష్, రాజారెడ్డి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేదిక నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన జిల్లా సివిల్ సర్జన్

యాడికి,

సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం అనంతపురం జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న సందర్శించారు. డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగులో భాగంగా ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచిత కళ్లద్దాల పంపిణీ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ గురించి వైద్యాధికారి శ్రీరామ్‌కుమార్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి డివిజన్ జిపిఎంఓ మధుసూదన్‌రాజు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వైద్యాధికారితో మాట్లాడుతున్న దృశ్యం

## టెక్ కళాశాలలో ఓరియెంటేషన్ ప్రోగ్రాం




అవగాహన కల్పిస్తున్న సురేష్‌రెడ్డి



హాజరైన విద్యార్థులు

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని తాడి పత్రి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. కొత్త విద్యార్థులు ఎలా వుండాలి, ఏ విధంగా ఇం జనీరింగ్ విద్య వుంటుంది అనే దానిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన చదువు ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పాటు బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య ఆవశ్యకతను మరియు ఇతర అంశాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఓఎ నటరాజేశ్వర్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్, ఎంసి భానుప్రసాద్, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషమంగా జీవించాలి
### సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ కుటుంబ సభ్యులు.

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం పరిధీలోని రుద్రంపేట పంచాయితీలో వలంటరీగా పనిచేస్తున్న వివాహానికిసర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ కుటుంబ సభ్యులు హాజరై నూతన వదువరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాతో జీవించాలని ఆశీర్వదించారు.



నూతన వధువరులతో సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్